ఆదిలక్ష్మి

ఆదినారాయణ కంటే ఆతని భార్య ఆదిలక్ష్మి చాలా ఎక్కువ తెలివిగలదని బంధువులందరూ ప్రశంసిస్తారు. ఇందుకు కారణం లేకపోలేదు! ఆదంపతులకు సంతానం కలగని రోజుల్లో పిసీ, పండుగ కలిగియుండి, పిలలు పుట్టడం ఆరంభించిన నాటినుంచీ ఉన్న ఆసక్తిక్రమంగా హారతి కర్పూరం వలె హరించి పోసాగింది.

ఆదినారాయణ స్కూల్ ఫైనలు మూడోప్రయత్నం గట్టెక్కి, పిసీ పత్రాలు దిద్దేవారికి తనవి దయకలుగదని నిర్ణయించుకుని, అప్పటికే కాపురానికి వచ్చిన భార్యతో కాపురం చేయసాగాడు. పాలపొంగులంటి యౌవనపు ఉద్రేకంతో మూడేళ్లు ఒకరినొకరు క్షణమైనా ఎడబాటు సహించలేని మోహంతో ఉయ్యాలలూగేరు. కాని ప్రథమంగా ఆడపిల్ల పుట్టిన సంవత్సరమే ఆ పాలపొంగులు పశమించినవి. నిరుద్యోగిగానుండే ఆస్తిపరుడి కుండే స్నేహితులు, ఆస్తియున్నవాడి కేమార్చేదా కా నిద్రపోరుగదా! ఆదినారాయణకు సంగీత వ్యసనముంటం వలన స్నేహితులంతా సంగీతపాటకులు, సంగీతాభిమానులు ఏర్పడ్డారు. ఆదినారాయణచేత లేకిపాటలు కొనిపించారు. ఎక్కడపాటకచేరీ జరిగినా ఆదినారాయణ ఆతని స్నేహితులు హాజరు. వాళ్ళందరకూ కాఫీలు సిగిరెట్లు, పాటకచేరీకు టిక్కట్లు ఆదినారాయణే కొనేవాడు. ఈఖర్చుతాకుండా సంగీతపాటకు లాతనివద్ద చేబదుళ్లుగా వందలు, రందలు తీసుకొని వాడు కొనడమేగాని, ఎన్నడూ ఒకడూ తీసుకున్న బాకీ బాపకు ఒక కానీ తిరిగి యివ్వలేదు. ఆదినారాయణ సంగీత వ్యసనం చివరకు ఒక వేశ్యకుంచుకునేదాకా ముదిరి-ఉన్న ఆస్తిలో చాలాభాగం ఆవేశ్య పరమాతుంచేశే, ఆనిమామ కొంచెమ్యవహారం తెలిసినవాడూ, మారదృష్టికలవాడు కావడంవలన, కూతురి ప్రోద్బలంతో మిగిలియున్న ఆయిదెకరాల మాగాని పొలం అల్లుకిచే కూతురిపేర వ్రాయించాడు. దానితో ఆదినారాయణ ఆదిరిపాటు ధనాభావంచే తగ్గిపోయి, భార్యాబిడ్డలయెడ ప్రతిరెండు సంవత్సరాలకూ ఒక ఆడపిల్లనో లేక, మగపిల్లవాడినో కంటూ, సంగీతం పాడుకుల్లో, కాఫీ హోటళ్ళ దగ్గరా వింటూ, జీవయాత్ర సాగించాడు.

ఆదిలక్ష్మి కాపరానికి కొచ్చినప్పుడు ఎన్నో బంగారం నగలతో ధూళాలంకరంధవళ వర్ణంజేసి. భర్త దుర్వ్యసనాలకోసం ఆమె నగలన్నీ మాయమైనయి. నుప్పయి ఎకరాల పొలంఅయిదెకరాలలోకి వచ్చింది. ఎనిమిదిమంది పిల్లలు. బస్తీకాపురం పల్లెటూరుకు మారింది. ఆ యిదెకరాల పొలంలో వచ్చే ఆదాయం తప్ప ఆదినారాయణ సంసారాన్ని పోషించేని మిత్తం ఏమీ సంపాదించటంలేదు. అతను సంగీతం వినడానికి తప్ప మరెందుకూ పనికిరాడని మామగారు నిర్ణయించాడు. సంతానకల్పతరువుగా శోభిస్తున్న అతనికాస్తిపోయిందని దిగులులేదు. ఆర్జన చేయాలని పట్టుదల, ఉత్సాహమూలేదు. భార్య యింటి పెత్తనమంతా స్వీకరించి తన కేలా ఇబ్బందిలేకుండా జరుపుతుందని నిశ్చయించుకున్నాడు. అదిలక్ష్మి ఆయిదెకరాల పొలంలో ఆదాయంతో, ఉన్న పల్లెటూరులో నెట్లో కాలక్షేపం జరిపింది. కాని పిల్లలు చదువులు లేకుండా పాడయిపోతున్నారని, ఎలాగైనా బస్తీ కాపురంపెట్టి పిల్లలకు విద్యాదానం కలిగించ నిశ్చయించుకుని తన తండ్రితో ఆలోచించింది. ఆదినారాయణకు తెలియకుండా తండ్రీకూతురూ బస్తీకాపురంగూర్చి, బస్తీలో ఆదినారాయణ చేయగల ఉద్యోగాల గూర్చి బాగా చర్చించి, ఒక నిర్ణయానికి రాగలిగారు.

2

అదిలక్ష్మి తన భావనాబలం ఉపయోగించి, బస్తీలో తమబంధువులతో రాతీయగలిగింది. పెద్దమేన, భూవసతీ గలబంధువులుండకున్నారు. వాళ్ల మేడకు వసకవాళ్లో ఓచిన్న పెంకుటిల్లుంది. అది తమకు అద్దెలేకుండా ఉంటానికిస్తే, ఇకబస్తీ కాపురానికే మీ అభ్యంతరముండదని నిశ్చయించి తండ్రినాదియంలో విచారించమని పంపించింది. పంటనే ఆపని అనుకున్నట్లుజరిగింది. ఇకసేం? బస్తీలో పిల్లలు నడువుకుంటూ గాలికి తిరిగి మగడుంకరీలో ప్రవేశిస్తారని అదిలక్ష్మి నిర్ణయించుకుని ఎనిమిదిమంది పిల్లలతో బస్తీకాపురమునకు తరలింది.

ఆదినారాయణ బాగాడబ్బు ఖర్చుపెడుతూ బస్తీ వంట తిరిగిన శృంగారపురుషుడుకావడంవల్ల తాముండే గ్రామం విడిచిపెట్టి పోవడానికి విచారపడలేదు. ఎనిమిదిమంది పిల్లల్ని పోషించేమిత్తంగా ఏదైనా ఉద్యోగం చేస్తామన్న సంకల్పం అతనికి కలుగలేదు. బస్తీ చేరిం తరవాత ప్రతిదినం అదిలక్ష్మి భర్తతో చెప్పకుండా తమబంధువులైన అయింటి యజమానురాలితో తనభర్తకేదైనా ఉద్యోగం దొరికితే బాగుండునని చెప్పసాగింది. ఆయింటి యజమాని ప్లీడరు గురుస్థానాచేసి ట్రిటిషువారి పరిపాలనకాలంలో చాలా సంపాదించిన వ్యక్తి. అయిన భార్యల్ల ఆదినారాయణ పరిస్థితి తెలుసుకుని ఒకనాడు తన్ని పిలిచి 'ఏవోయ్; నీకేదైనా ఉద్యోగమిప్పిస్తే చేస్తావూ?' అని అడిగాడు. ఆదినారాయణ సమాధానం ఆలోచిస్తుండగా, ఆదిలక్ష్మి అక్కడకు వచ్చి 'బాబా య్! ఎందుకు చేయరూ? చేస్తాగు. ఎనిమిదిమంది పిల్లలతో ఏమీఆదాయం లేకుండా ఈసంసారం ఎలాజరుగుతుంది? ముప్పయి ఎకరాలపొలం స్నేహితులకూ, ముండలకు పెట్టగా అయిదెకరాలు మిగిల్చే పరికి మాతాత ముత్తాతలు దిగి వచ్చారు. ఆ అయిదెకరాలు మానాన్న నాపేర పెట్టించాడు. ఈయన అయిదెకరాలు నాపేర పెట్టడానికి సమ్మతించకనానాహంగామాచేశారు అప్పుడు! ఇప్పుడా కాస్తపొలమేగా ఉంది కాబట్టే మేమూ, పిల్లలూ చావకుండా బ్రతుకు తున్నాం!' అన్నది ఏకధోరణిగా.

ఆమె కోకిలకంఠ మధురాన్ని వింటూ అయింటియజమానిరామయ్యగారు- తాపీగాచుట్టకాల్చుకుంటూకూర్చున్నాడు. ఇంటిపెత్తనమంతా ఆదిలక్ష్మిదేనని ఆయన గ్రహించాడు. 'ఆడ పెత్తనం తంబల దోరతనం' అనుసామెత నిరర్థకమైనదని రుజువుచేయగల సమర్థురాలు ఆదిలక్ష్మి అని రామయ్య భావించాడు. స్త్రీలనబలలనీ, వారికి పురుషులకున్న వ్యవహారజ్ఞానంలేదనీ కొందరు భావిస్తారు. కాని అదినిజంకాదు. స్త్రీలనన్నీవ్యవహారములనుండీ దూరంచేసి కార్యభారం పురుషునుపహించడంవలనకే స్త్రీల తెలివి తేటలు పైకిరాపటంలేదు. ఆదిలక్ష్మి వంటి సౌందర్యవతి, వ్యవహారపారీణా మంచి ఆకర్షణశక్తిగల విదుషీమణి అప్రయోజకుడైనభర్తనుపహించలేని సంసార బాధ్య తను వహించిందుంటే, ఆది యెంతో స్తవనీయవిషయం! స్త్రీలలో నెందరి తెలివి తేటలో అడవిని గాచిన వెన్నెలలైపోతున్నవీ భారతదేశంలో.

తనపక్షాన మాట్లాడిన భార్యనితిలకించి ఆదినారాయణ 'ఏదైనాఉద్యోగంచేయాలని నాకు లేదు. కాని ఏదో చేయక పోతే- అదివూరుకోదు!అన్నాడుమెల్లిగా.

'నీభార్యకోప్పడుకుందువైనా ఉద్యోగం చేయడం మంచిది. సంసారాన్ని పోషించవలసిన బాధ్యత పురుషుడిపైనే వుంటుంది. నీభార్య తెలివిగలదికాబట్టి నీవు ఆస్తిపాడుచేసినప్పటికీ, ఓర్పుతో సంసారాన్ని దిద్దుకుపోతోంది! అన్నాడు రామయ్య ఆదిలక్ష్మిని ఒకసారి, ఆదినారాయణ నొకసారి తిలకిస్తూ.

"బాబుగారూ! మీరేదైనా ఉద్యోగం కుదర్చండి. నెలకో 20రూపాయిల ఉద్యోగమైనాచాలు, ఇంట్లోపైఖర్చులకేనా సరిపోతుంది!' అన్నది ఆదిలక్ష్మి.

"ఇరవైరూపాయిల ఉద్యోగం నేను చేయను. పాకీవాడు నెలకు 30 రూపాయిలు సంపాదిస్తున్నాడు. నాకు కనీసం నెలకు ఏభయి రూపాయిలయినా ఇస్తేగాని లాభం లేదు. నే నింగ్లీషు చదివినవాడ్ని. అన్నాడు ఆది నారాయణ.

రామయ్య ఆతనికేదో ఒక ఉద్యోగం కుదురుస్తానని వాగ్దానం చేశాడు.

3

పిల్లలందరిలోకీ పెద్దది ఆడపిల్లకుపదిహేనేళ్లు వచ్చినవి. దానికి పెళ్లిచేయాలి. అదిలక్ష్మి భర్తకు ముప్పయి అయిదు రూపాయల ఉద్యోగం దొరికిం తరవాత-పెద్ద పిల్ల పద్మజిని పెళ్లిగూర్చి ఆలోచన చేసింది. పెళ్లికొడుకుల్ని విచారించమని తండ్రికి ఉత్తరం రాసింది- కొందరి నందులో సూచించింది.

ఆది లక్ష్మి తెలివితేటలూ, అదృష్టం బాగున్నా సంసారంవల్ల మూడుకరాలపొలం గల పెద్దకొడుకు కట్నం లేకుండా పద్మజిని వివాహమాడడానికి కంగీకరించాడు. పెళ్లికొడుక్కి తల్లిదండ్రులు - అన్న చెల్లెలు- ఎవరూలేరు. అతడ్ని ఇల్లటముంచుకొని అతని పొలం మూడెకరాలలో ఆదాయం కూడా తమ ఖర్చుల క్రిందకు తీసుకొని తన భర్తనుంచి అప్రయోజకుడ్ని చేసి - అంటే ఆయిదెకరాల పొలం తన కూతురి పేర వ్రాయించి - అతని చేత కూడా ఏదోఉద్యోగం చేయించడానికి పెద్దప్లాను వేసింది. స్త్రీబుద్ధికి ప్రయోజకం అన్నాడెవడో సంస్కృతి పంచితుకు!

ఆదినారాయణ ఉద్యోగస్థుడైనప్పటి నంచీ మొదటి నెలజీతంలో అయిదురూపాయిలు తనసాదరుకుం చుకొని 30 రూపాయిలు భార్య చేతిలో పెట్టాడు.

'తక్కిన అయిదూ ఏవి?" అన్నది ఆది లక్ష్మి గదమాయించినట్లుగా.

'నేవాడుకున్నానుముందే - ఏదో కాఫీ, బీడీలు కర్చుకు!' అన్నాడు నసుగుతూ భర్త.

ఇంట్లో కాఫీ కాచి యిస్తున్నది చాలలేదూ! పిల్లలు, నేను మాడి చావడానికి ఉన్న పొలం, నా నగలు వేశ్యకు భారపోశారు. ప్రతినెలా ఆ అయిదూ కూడా ఇంటికి తీసుకరండి!' అని దుఃఖించింది ఆదిలక్ష్మి.

చేతి నిండా డబ్బు వాడిన నేను - నెలకో అయిదురూపాయిలు కూడా నా సాదరుకు వాడుకో కూడదని నీయాజ్ఞ అన్నమాట! అలా అయితే, నే నా ఉద్యోగం చేయను. తెలిసిందా!' అన్నాడు. ఆదినారాయణ తాను పురుషుడివలె.

"పిల్లలుప్రతిదినం కానీయిమ్మంటేయివ్వటం లేదు నేను. నే నెంతో జాగ్రత్తగా బస్తీలోచదువుకునే 13 ఏండ్ల కుర్రవాళ్ళింతమందో సినిమాలకు రూపాయిలు ఖర్చుపెడుతుంటే ఆదిలక్ష్మి తనకుమారుడికి జేడయిస్తే, తనుకంటున్న ఉచ్చదశల కలలు భగ్నమౌతాయని వాడ్ని భర్తచేత కొట్టించడం అన్యాయమని ఇంటివారు రామయ్యాదం పతులుకూడా ఏకాంతంలో అనుకున్నారు. ఒకరోజున .ఆదిలక్ష్మితో రామయ్యగారిభార్యకుబ్బమ్మ యీవిషయముగూర్చి హెచ్చరించగా ఆదిలక్ష్మి 'పిన్నిగారూ! వాడికోజేడ యివ్వగానే తక్కిన పిల్లలూరుకుంటారా? మేమూ సినిమాకు పోతామంటారు! ఒకసారిసినిమా చూచివూరుకుంటారా చిన్న పిల్లలు, వచ్చిన కొత్తతటకల్లా నశ్శాలని గోల చేస్తారు. సినిమాచూస్తే ఏమైనా కడుపు నిండుతుందా? అపలిచిన్న కుంకలకు సినిమాచూస్తే ఏంతెలుస్తుంది? నామటుకు నేనే సినిమాఖర్చు అనవసరమని మానుకున్నాను. ఒకసినిమాకర్చేమిటి ఇంట్లో నెయ్యివాడటంలేదు! తిరగమోతకూ చేతి మీదకీమారువాసెయ్యి వాడుకుంటున్నాం. అదిచాలాఆరోగ్యకరమని పత్రికలో రాశారని మావారు చెప్పారు! ఎన్నికర్చులకని డబ్బుఖర్చుపెట్టగలం; నేనుచెడుచీరెలు, రెండురవికెలతో కాలంగడుపుతున్నాను. పిల్లలకు పరికినపుడ్డలు లేవు పిన్నీగారూ! పైగా రెండుమాసాలలోమాపద్మజిని పెండ్లి. తిండిఖర్చు మానాన్న భరించినా గుడ్డలకు పాత్రసామానుకూ అయిదువందలయినా అవుతుంది!' అన్నది, పెద్దఉపన్యాసధోరణిలో పెద్దఆర్థిక పితల్లాడుచు.

'అవునమ్మా! అవును. మాకాయిదారు మగపిల్లలేకాబట్టి తెలియడంలేదు. అదీకాక వారు బాగా ఆర్జనచేసినపాడబ్బు మూలనుకుతుండగా మేమెఖర్చు మానుకోవటంలేదు!' అన్నది సుబ్బమ్మ తనధనవంతురాలితనంతో.

సుబ్బమ్మ కట్టుకుంటున్న ఖరీదుగల చీరెలు, పెట్టుకుంటున్న చాలాబంగారపు నగలు ఆదిలక్ష్మికి ఎప్పుడూ అసూయనుకలిగిస్తున్నా. ఆమెయత్తో తనయిల్లు కాపురముంటానికిచ్చి. ఎన్ని విధాలో సహాయ సాయభూతులు చూపిస్తున్నది. ఆదిలక్ష్మి తన తెలివితేటలనుపయోగించి సంసారపు ఖర్చులు బాగా తగ్గించి, చాటుగా డబ్బునిలవ చేసికొని తనపూర్వపునగలలో ముంగోక చంద్రహారంగొలుసుచేయించుకోవాలనుకొన్నది. కుమార్తెనిరాజారావుకిచ్చి పెళ్లి చేసి, రాజారావుని ఇల్లరికం ఉంచుకొన్నతరువాత తనకలఫలిస్తుందనుకున్నది ఆదిలక్ష్మి.

4

కొందరకతలులు తాము తినడం కూడా మాని తమపిల్లలకు పెడుతుంటారు! కాని ఆదిలక్ష్మి స్వార్థబుద్ధిచే పిల్లలన్నాకీ, సెయ్యికీ, పెడక్కి కరువుపడ్డారు. పోనీ ప్రతిదినం లేకపోయినా, నెలకోరోజున నైనా తృప్తిగా తిండిలేరుపిల్లలకు! పిల్లలందరికీ నీళ్ళపుట్లగవోసి, తాముచిక్కనిముద్దగా పోసుకుంటుంది. పిల్లల్ని బడికాలిపంపి, భర్తనిపనిలోకిపంపి, తాను పెద్దకూతురు మనపరొట్టుకాల్చుకతింటారు. నిజంగా డబ్బులేక ఇబ్బందిపడేనాళ్ళుకూడా: ఆదిలక్ష్మిపద్ధతి స్వార్థంతోకూడినది. ఆమె పోయిన ఆస్తిని కూడదీయాలనీ, తాను నగలు మరల చేయించుకోవాలనీ, ఒకతీయని కలలోమునిగి తన ఆడపెత్తనం ఆచరణలో పెట్టసాగింది. మొదట్లో బంధువులంతా ఆమెని తెలివిగలదానిగాభావించి ప్రశంసించారు. కాని ఆమెతనపిల్లల్ని పెంచే భారం బంధువులలో కొందరిమీద వేయడం ప్రారంభించేసరికి ఆమెస్వార్థంబయటపడసాగింది.

పెద్దపిల్లతిని పిల్లలులేని ఆదినారాయణ అన్నయింటికీ, పెద్దబావడిని తరచిల్లెలు గారింటికీ, మూడోపిల్లని తమయింటికీ తీవ్రంగా దగ్గిరబంధువులందరికీ వప్పగించి వారికి చదువులు చెప్పించి, పోషించే బాధ్యత తనపైనా చాకచక్యంగా వెనకట్టింది. ఇప్పుడామెకు మనశ్శాంతి చిక్కింది. తనకు పూచీపెట్టి వంటపని చేసేందుకు మాత్రం పద్మజిని దానివల్లలు కలుగు! కడుపుమీద పిల్లలిద్దరూ తిరగడ్డ నుంచుకొని నలుగురిపిల్లల్ని ఇతరులకెత్తి మీదికిక్కించింది: ఆదిచాకచక్యంతెలుసుకొని తాతానంగలతల్లిదండ్రులు నేర్చుకోవలసిన గొప్ప 'లెక్కిక' ఆదిలక్ష్మి కనిపెట్టినందుకు ఆమె కాంధ్రులు కృతజ్ఞత చూపాలి.

తనకన్నపిల్లలు తినకే భారంగానుంటే పరాయివాళ్ళ ప్రేమతో చూస్తారా? అని ఆదిలక్ష్మి ఆలోచించలేదు. తన పిల్లలు ఎక్కడో బ్రతికటంవల్ల ఖర్చుతగ్గుతుందని నిశ్చయించుకుంది. కాని లోకం ఏమంటుందో ఆమెపనదలచలేదు. తల్లిలే పిల్లవలె తనపిల్లలు యితరులమీద ఆధారపడియుంటం ని.ద్యమన్న ఆలోచన ఆమెకు తోచలేదు: భర్తకుతోచిందికాని ఆమె భర్తమాటను ఖాతరుచేయటంమాని చాలా కాలమయింది. ఆమెఆజ్ఞప్రకారంభర్త నడుచుకొనాలికాని, తాను భర్తఆజ్ఞను మన్నించడం అసంభవమని ఆదిలక్ష్మి నిశ్చయం!

ఆమెభర్తవై పునుంచి ఏచుట్టంవచ్చినా భోజనానికి ఉండమనడం మానేసింది! ఆదినారాయణ అన్నలక్ష్మినారాయణవచ్చినా అంతే...! ఆదిలక్ష్మితనకొడుకుని ఆయనిటివద్ద దింపినతరవాత, ఆయన వచ్చినప్పుడు ఒకసారి 'బావగారూ! మీరు మావంటి బీదవాళ్ళింట్లో భోంచేయమన్నా చేయరు. మేంసెయ్యికూడ పేరుపోకుండా చప్పిడితింటున్నాము!' అన్నది.ఆమాటవిని, అవినిజమనుకొని, ఇక్ష్మీనారాయణ, 'ఇది బస్తీ! నేనుహోటల్లోతింటాను!' అన్నాడు. తనభార్య ఆవిధంగా తనఅన్నను మర్యాదా చేయటం ఆదినారాయణకిష్టములేదు. కాని ఏంచేస్తాడు! భార్యకుసమాధానంచెప్పలేడు.

ఆడపెత్తనంవల్ల వంశగౌరవమర్యాదలు నాశనంకావడం సర్వసామాన్యమనుకొని ఆదినారాయణ, అన్ననిరైలుదాకా పంపడానికి వెళ్ళి అన్నయ్యా! అదిచెప్పేవన్నీ అబద్ధాలు! దానితండ్రీ, చెల్లెళ్ళూ ఎంతమందిపచ్చి, ఎన్నాళ్ళున్నా దానికిష్టమే గాని, నాతరపునేవరొచ్చినా యింతే! అన్నాడు.

'పోనీలేరాతమ్ముడూ! ఈరెండురూపాయలుతీసుకో!' అనిలక్ష్మీనారాయణ తమ్ముడుచేతిలో డబ్బుపెట్టి రైలెక్కి వెళ్ళారు: కానివారంరోజులుతిరక్కుండా ఆదిలక్ష్మి కుమారుడ్ని తీసుకవచ్చి తల్లి దండ్రులవద్ద దించిపోయాడు. ఆమె కుమారుడ్ని అన్నిపంగతులూ అడిగితెలుసుకుంది. లక్ష్మీనారాయణను తను సరిగా మర్యాద చేయకపోవడమే కారణమని తెలుసుకొని ఊరకోక 'పిల్లలులేరని నాపిల్లాడ్ని పంపితే వాడికి పరిగాఅన్నంపెట్టక నానాబాధలు పెట్టి కొట్టిపంపించింది మాతోడికోడలు! పిన్నీ! ఆడవాళ్ళలో ఎంతకఠినాత్ములుంటారో తెలిసింది!' అంటుంది యింటియజమానురాలు సుబ్బమ్మతో.

సుబ్బమ్మమొదట్లో ఆదిలక్ష్మిమనసు కనిపెట్టలేకపోయింది కాని క్రమంగా ఆమె భావాలు ఎంతవైచ్యానికైనా వెనుదీయని వని తెలుసుకుంది.. ప్రతిదినం పచ్చడి, పులుసు, ఊరగాయలు, అప్పడాలు, వడియాలు యావన! అంతేకాదు పిల్లలు నెయ్యి కావాలని గోలచేస్తున్నారనీ ఇంట్లో మారువానెయ్యి కొన్తేనే వాసనలేదంటున్నారనీ సుబ్బమ్మగారింట్లో నెయ్యి పోయించు కెళ్లి పిల్లలకోబొట్టు రాల్చి, మిగతాది తాను నేనుకతినడం- ఇత్యాది విషయాలు కొన్ని ఆయింటి యజమానురాలికి తెలిసి అసహ్యం కలిగి, ఒకటి రెండు సార్లు వాళ్ల దరిద్రమును హేళన చేసింది! కాని ఆదిలక్ష్మి కామాటలు బాధకలిగించలేదు. ఆమెకు తన ధనం ఖర్చు కాకుండా ఉంటమే పరమావధి!

సుబ్బమ్మ సంక్రాంతి పండుగకు కొత్త చీర కట్టుకు, నగలెన్నో పెట్టుకుని చక్కగా సింగారించుకుంటే ఆదిలక్ష్మి ఆమెని చూచి 'నాకూ ఎన్నో నగలుండేవి: ఎన్నో పట్టుచీరెలుండెవి. నగలూ, పట్టుచీరెలు ఆదరంగావున్న వాళ్ల కందాన్నిస్తాయి కాని ముసలివాళ్లకు అవి గంగిరెద్దులకు వేసినట్లుగా నుంటాయి!' అంది.

ఆమాటలకు సుబ్బమ్మమనసులో చాలా బాధపడి భర్తతో చెప్పింది. రామయ్య 'దాని దరిద్ర లక్షణాన్ని అది జన్మ చెట్టింది. కీళ్ల నీయింట్లో నీవే ప్రవేశపెట్టావు. నేనప్పుడే చెప్పాను: వాళ్లు దరిద్రంలో మునిగి వున్నారు. మనల్ని చూచి అసూయ పడతారని, కాని నీవు వినలేదు!' అన్నాడు భార్య నోదార్చుతూ,

5

అదిలక్ష్మి తన ఆడపెత్తనంలో ఎలాగో రాజారావు కిచ్చి పద్మజిని పెళ్లి ఏబయి రూపాయల ఖర్చుతో పూర్తి చేసింది. రాజారావు పిల్ల చక్కగా నున్నదని ఆశపడి పెళ్లి చేసుకున్నాడు గాని అత్తగారి తెలివితేటలు తెలుసుకొనియుంటే చేసుకొనే వాడు కాడు. పద్మజిని పెళ్లి, ఆమె పినతల్లి సుగుణ పెళ్లిలో జరిగి పోయింది. పీ కంచుమురచేయు, ఇత్తడి పళెం- ఇటువంటి నవకవరకాలసామానుతో రాజారావు తృప్తి పడడాడు. సౌందర్యానికి ముందు వండి సామాన్లు కావాలన్న భావం అతనికి కలుగ లేదు.

పెళ్లి అయిన వెంటనే పద్మజినికి గర్భాధాన మయింది. అదిలక్ష్మి అల్లుడికి తన తండ్రిచేత చెప్పించింది: రాజారావుకూడా అత్తగారింట్లోనే వుంటే బాగుంటుందని! కాని రాజారావుకు కంగీరించక, భార్యని తీసుకు వెళ్లి తమగ్రామంలో కాపురం పెట్టాడు: అదిలక్ష్మి కట్టుపన్న గాలిమేడలు గాలిమేడలు వలెయినవి. ఆమె ఎలాగైనా అల్లుడ్ని స్వాధీనుడ్ని చేసుకొనడానికి అహోరాత్రము లాలోచించి-చివరకో ఉపాయంతోచి-దాని ప్రకారం కూతురి నొకసారి పండుగకు తీసుకు వచ్చి కొన్ని సూసాలు చరకూ ఆమె భర్త వచ్చి నప్పుడల్లా ఎన్ని విధాల ప్రయత్నించినా పంపక- తన కూతురి కల్లకు నానా హింసలూ పెడుతున్నానని- దుర్మార్గుడనీ ప్రచారం సాగించింది పాపం! రాజారావు అందనత్తె యందు భార్య మీద ఏ మోహం వల్ల గొన్ని మాసాలు వచ్చి పోయాడు. కాని అత్తగారి ఈపక్షపు సూటలెక్కువయి ఆతను భార్యని పుట్టింట్లోనే వదిలేసి, వేశ్య నుంచుకున్నాడు.

అనేక విధాల రాజారావుని భార్యా విధేయుడ్ని చేయాలని, అదిలక్ష్మి తన తెలివితేటలన్నీ ఉపయోగించి బంధువుల ద్వారా ప్రయత్నించింది, కాని రాజారావు తన త్రోవనుంచి తిరగక పోగా- భార్యకు విడాకు లిచ్చాడు. ఈ వార్త విన్న బంధువు లందరూ 'పద్మజిని కాపురం చెడడానికి తల్లియే కారణం! ఆడపెత్తనం తింబల దోరతనం! అని ఊరికే అన్నారూ?' అని నిందా వాక్యాలాడారు.

కూతురి కాపురం చెడిపోయినందుకు అదిలక్ష్మి భయపడలేదు: తన కూతురు చదువుకొని ఉద్యోగంచేసైనా బ్రతకగలదనీ, రాజారావు వంటి దుర్మార్గుడితో కాపురం చేయడంకంటె చావడం మేలనీ మాట్లాడ సాగింది, తదనుగుణంగా భర్త విడిచిపెట్టిన పద్మజినికి హిందీ చదువు నేర్పడానికో పాతికేళ్ల వయస్సున్న ఉపాధ్యాయుడ్ని కుదిర్చింది.

అదిలక్ష్మి ఆడపెత్తనం వెర్రితలలు వేయడం బంధువులకు బాధామయమయింది. కానీ ఎవరికి పట్టింది? గ్రామంలో నాలుగు రోజులు ఆశ్చర్యంగా చెప్పుకుని తరవాత అదిలక్ష్మి కుటుంబంగూర్చి దాదాపు మరిచి పోయారు. లోకంలో ఎవరికి సంసార కష్ట సుఖాలు వారివని ఊరకోల్లారు. రాజారావు తరపు బంధువులు అదిలక్ష్మి అవినీతి పరురాలని ప్రచారం సాగించారు. అదిక్ష్మి తరపు బంధువులు దానికి ప్రతిగా మరోప్రచారం. ఇలా అదిలక్ష్మి చేరు అతి ప్రఖ్యాతి వహించింది.

ఆమె తన కల చెదిరిపోవటం భరించలేక పోయింది. తను కట్టుకున్న గాలి మేడలు కూలిపోవడం ఏతీరికైనా బాధాకరం కాదూ? అయినా, తన కూతురు భర్తని విడిచి పుట్టింట్లోయుండి తనకు కంటపని లేకుండా చేసి, చదువుకుంటున్నందుకు సంతోషపడింది. తన మగ పిల్లలు పెద్దవాళ్లయి, గట్టి పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తారని- వాళ్ల వాయాంలో తాను చేయించుకో దలచిన నగలన్నీ చేయించుకోడానికినిశ్చయించుకుంది! కొడుకులు తన చెప్పుచేతుల్లో నుంటారని ఆమె భ్రమ!

6

ఆరోజున సాయంత్రం ఆదినారాయణ తనసెలజీతంతాలూకు ముప్పయిరూపాయిలు తెచ్చి అదిలక్ష్మికిచ్చాడు. అదిలక్ష్మి ఆడబ్బు ట్రంకులోపెట్టి తాళం వేయమని కూతురు పద్మజినిచేతి కిచ్చింది. కూతురు చదువుకునే హిందీపుస్తకంలో మూడు పదిరూపాయలనోట్లు పెట్టి, ట్రంకుపెట్టెలో పెట్టడంసంగతియరచిపోయింది. అదిలక్ష్మి పెద్దకొడుకుగోపాలం పద్మజిని ముప్పయి రూపాయలు హిందీపుస్తకంలో పెట్టడం చూచాడు. అంతే...అరాత్రేఆడబ్బుతీసుకొనిఉడాయించాడు. మర్నాటిఉదయం అదిలక్ష్మికి కుమారుడు కన్పించకపోవడం డబ్బుకన్పించకపోవడం ల్ల డబ్బుకుమారుడెత్తుకపోయా డని నిశ్చయించుకుని ఆజా గ్రత్తగా హిందీపుస్తకంలో డబ్బుపెట్టిన పద్మజిని కర్రతో కొట్టసాగింది. పద్మజిని కర్రతో కొట్టినంతకొద్దీ ఆడబ్బులతో యుత్పత్తిచేసుకు ఎంతఉన్నతమైందో తెలిసింది! కాని ఏం జేస్తుంది?

ఆదినారాయణ భార్య కుమారుడిజాడ తెలియక చాలా ఆందోళనపడి ఊరంతా వెతికారు. ఎరిసున్నవారందరికీ చెప్పి వెతికించారు. ఆరురోజులైనప్పిమ్మట గోపాలం మాచిబూర్జుతో గ్రామాన్తరాన్ క్రొత్త చొక్కాతో యింటికివచ్చాడు. తల్లిదండ్రులు తనయీకుమారుడ్ని కెక్కడ సమయానికి తెలుసుకొనగలరనివాడు! తానింటి లోడబ్బు నెత్తుకపోయినపంగతే మరచిపోయాడు గోపాలం! జలసాగా ఆరురోజులు ఆమట్టుపక్కలగ్రామాలు తిరిగాడు: కొంపకుచేరుకున్నాడుసాయంత్రం నాలుగుగంటల వేళ!

ఆదిలక్ష్మి కొడుకుని చూచిమండగానే ఆదిశక్తిఅయిపోయింది.

'ఏంరా! డబ్బింకేమైనా వుందా? అంతాఅయిపోయిందా?'అని వాడిజేబులో చేయిపెట్టి డబ్బులు బైటికితీసింది. అనిపదకొండుకాసులు మాత్రం!ఇకకోపం పట్టలేక వాడిని కర్రతో కొడుతూ మంతా వాచేలాగున కొట్టింది. వాడు పెద్దపెట్టునకోకాలుపెడుతూంటే,రామయ్య, సుబ్బమ్మ వచ్చి ఆదిలక్ష్మిని శాంతించమని కోరారు. ఆదిలక్ష్మి వాళ్ళమాటలు విని 'మాకేమైనా మీకు మోస్తరు పోలేదాస్తివుంటే మాకీముప్పయి రూపాయి లోలెక్కలోనివికావు! మాదాధలు మీకేంతెలుస్తయి. అంతా నీతులు చెప్పేవారే గాని ఆవగింజయినా యిచ్చేవారులేరు!' అన్నది కోపంతో. రామయ్యకు కూడా కోపంవచ్చింది. ఇంట్లోనుంచి లేచిపొమ్మనిఅందామన్న క్రోధంవచ్చింది. కాని ఉపశమించివెళ్లిపోయాడు.

ఆదినారాయణఇంటికి వచ్చి తనకష్టార్జిత ధనమును దొంగిలించిపారిపోయి అంతా దుర్వ్యయంచేసిన - లాసు, చొక్కా, బూట్లుకొనడం- కుమారుడ్ని భార్య ఆజ్ఞప్రకారం చాలాతీవ్రంగా కొట్టాడు. గోపాలంఆదెబ్బలపట్టుకోలేక తల్లిదండ్రునీ ఎన్నోవిధాల ప్రార్థించాడు. ఆజ్ఞానులు,సురసాంకారుల హృదయాలలో జాలిఎందుకుంటుంది? అన్నిడబ్బులు కొట్టి ఆరాత్రి గోపాలానికి అన్నంపెట్టలేదు కన్నతల్లిదండ్రులు! వాడ్ని సన్మార్గవర్తనుడ్ని చేయడానికి వాడ్ని ఆకలితోమాడ్చటమే తగిన మందనుకున్నారు!

తెల్లవారింది. గోపాలం యింట్లోలేడు. తల్లిదండ్రులు మళ్లీ కుమారు డేమి దొంగిలించకపోయాడో అని పెట్టెలలో నున్న వస్తువులన్నీ తారాలాలెక్కించి సరిచూచుకున్నారు: అన్నీవున్నాయి: పిల్లవాడుకనిపించలేదు

సాయంత్రానికల్లా ఊరంతా ఒకవార్త ప్రాకింది: ఎవరో పదహారేళ్ళపిల్లవాడు బూట్లు, లోత్తుచొక్కా, లోత్తులాగు కలిగిన పచ్చని పిల్లవాడు రైలుకిందపడి మరణించాడని! ఆపిల్లవాడి శవం పోలీసులు ఆస్పత్రికి తీసుకవెళ్లారని తెలిసి ఆదినారాయణ ఆస్పత్రికివెళ్లి చూడగా ఆపిల్లవాడు తనకుమారుడు! గోపాలం...!

పిల్లవాడు చనిపోయాడని విన్న దగ్గర బంధువులంతా ఆదినారాయణను ఆదిలక్ష్మినీ ఓదార్చే నిమిత్తం నెలరోజులు-ప్రతిదినంలగుగురైనా గురువారాన్నవచ్చి-వీరికాన్ని కావాలని అనుభవించినయింటిలో- భోజనాలు చేసి వెళ్లిపోయారు. ఈబంధువులతా కిడీర్లు ఆదిలక్ష్మి భర్తజీతంతాలూకు నిలవజేసినవీళయి అయిదురూపాయిలుగాక, పైవందరూపాయలు ఆమెతండ్రిద్ద అప్పుగాతీసికొని వాడిపనుంబరౌరవాన్ని నిలబెట్టింది.

కోతలు, గాయములు చర్మ వ్యాధులకు

క్యుటికూరా కావాలి

క్షేమంగ